ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 20.02.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** ఏఐ, సాంకేతికత, ఆవిష్కరణలకు చెందిన వివిధ భాగస్వాములను ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఒక వేదిక మీదకు చేర్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.

**2.** రాఫెల్ యుద్ధ విమానాల విషయంలో భారత్ - ఫ్రాన్స్ దేశాలు తమ సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు.

**3.** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు అస్సాంలోని కాచర్ జిల్లాలో 'వైబ్రెంట్ విలేజస్ ప్రోగ్రామ్-II' ను ప్రారంభిస్తారు.

**4.** రాబోయే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి సన్నాహక పనులను పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధాన అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

**MORN. PM-CEO ROUNDTABLE**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో వ్యాపార రంగ ప్రముఖులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏఐ, సాంకేతికత, ఆవిష్కరణలకు చెందిన వివిధ భాగస్వాములను ఈ వేదిక ఒకచోటకు చేర్చిందని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఈ వేదికలో జరిగి చర్చలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాగాయని తెలిపారు. ఏఐని బాధ్యతాయుతంగా విస్తరించడం , అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం , అభివృద్ధికి సంబంధించిన అవకాశాలను అందిపుచ్చుకోవడంపై ప్రధానంగా చర్చించారు. మానవ ప్రగతికి , సుస్థిర అభివృద్ధికి కృత్రిమ మేధను వినియోగించుకోవాలనే నిబద్ధత అందరిలో కనిపించడం సంతోషదాయకమని నరేంద్రమోదీ అన్నారు.

**NSD**

**REV. PM-AI IMPACT SUMMIT**

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతోన్న ఇండియా AI ఇంపాక్ట్ స దస్సులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... భారత్ కొత్త సాంకేతికతను అభివృద్ధి చేయడమే కాకుండా , దానిని వేగంగా అందిపుచ్చుకుంటుందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద 'టెక్ పూల్ 'కు భారత్ కేంద్రం గా వుందని వెల్లడించా రు. మానవ చరిత్రలో కృత్రిమ మేధ ఒక పరివర్తనాత్మక అధ్యాయమని, ఇది మానవ సామర్థ్యాలను అనేక రెట్లు పెంచుతుందన్నా రు. AIని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా మోదీ పిలుపునిచ్చారు.

**S/B – PM MODI**

**NSD**

**PM-BILATERAL MEETINGS**

న్యూఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ' సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న పలువురు దేశాల నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. అబుదాబి క్రౌన్ ప్రిన్స్‌తో జరిగిన చర్చలలో వివిధ రంగాలలో సాధించిన పురోగతిపై ఇరు వురు

నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. చారిత్రక సంబంధాలను గుర్తు చేసుకుంటూ , కృత్రిమ మేధ రంగంలో సహకారాన్ని పెంపొందించుకునే మార్గాలపై చర్చించారు. నెదర్లాండ్స్ ప్రధానమంత్రితో జరిగిన సమావేశంలో , ఆర్థిక, సామాజిక మార్పులకు ఏఐని ఒక సాధనంగా ఎలా ఉపయోగించుకోవచ్చనే అంశంపై అభిప్రాయాలను పంచుకున్నారు. స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో వాణిజ్యం , పెట్టుబడులు, సాంకేతికతతో సహా ఆర్థిక రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడం, ఏఐ ఆవిష్కరణలలో భవిష్యత్తు భాగస్వామ్యాల గురించి చర్చించారు. గ్రీస్ ప్రధానమంత్రి కిరియాకోస్ మిత్సోటాకిస్ తో జరిగిన సమావేశంలో - వాణిజ్యం, రక్షణ, భద్రత, ఏఐ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో సహకారంపై దృష్టి సారించారు.

**NSD**

## MORN VP - OPEN AI

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నిన్న న్యూఢిల్లీలో ఓపెన్ ఏఐ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ ప్రతినిధి బృందంలో ఓపెన్ ఏఐ దేశాల విభాగాధిపతి జార్జ్ ఒస్బోర్న్ , చీఫ్ గ్లోబల్ అఫైర్స్ ఆఫీసర్ క్రిస్ లెహనే , ఓపెన్ ఏఐ ఇండియా స్ట్రాటజీ అండ్ గ్లోబల్ అఫైర్స్ హెడ్ ప్రగ్యా మిశ్రా ఉన్నారు. కృత్రిమ మేధ రంగంలో వస్తున్న సరికొత్త పరిణామాలు , ఏఐ అనువర్తనాలు, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఏఐ రంగం వంటి అంశాలపై చర్చించినట్లు ఉపరాష్ట్రపతి తెలిపారు.

**NSD**

## AI IMPACT SUMMIT - DAY 5

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' ఉత్సాహంగా కొనసాగుతోంది. సదస్సులో 5వ రోజైన ఈరోజు , అంతర్జాతీయ ఏఐ గవర్నెన్స్ , సహకారం కోసం ఉమ్మడి కార్యాచరణను రూపొందిస్తూ నేతల ప్రకటనను ఆమోదిస్తారు. బాధ్యతాయుతమైన, సమగ్రమైన ఏఐని ప్రోత్సహించడంలో బహుళపక్ష సహకారాన్ని బలోపేతం చేసే దిశగా సభ్య దేశాలు పురోగతిని సమీక్షిస్తాయి. ఈ సదస్సులో 500 మందికి

పైగా ఏఐ నిపుణులు , 100 మందికి పైగా వ్యవస్థాపకులు , సీఈఓలు , 150 మంది విద్యావేత్తలు, పరిశోధకులు, దాదాపు 400 మంది చీఫ్ టెక్నికల్ ఆఫీసర్లు పాల్గొంటున్నారు. ప్రదర్శనకారులు, ఆవిష్కర్తలు, సందర్శకుల నుండి వస్తున్న విశేష స్పందన దృష్ట్యా , 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో' ను రేపటి వరకు పొడిగించారు.

**NSD**

## MACRON-RAFALE

రాఫెల్ యుద్ధ విమానాల విషయంలో భారత్ - ఫ్రాన్స్ దేశాలు తమ సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ' సందర్భంగా ఆయన ఈ విషయాలను వెల్లడించారు. భారత్ మరో 114 రాఫెల్ జెట్‌ల కోసం ఆర్డర్ ఇచ్చేందుకు ఆసక్తి చూపిందని, వాటిని ఉమ్మడిగా ఉత్పత్తి చేయాలని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త ఒప్పందంలో 'మేక్ ఇన్ ఇండియా ' విధానమే అత్యంత కీలకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. భారత్, ఫ్రాన్స్ మధ్య ఉన్న ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం రెండు దేశాలకు ఎంతో విశిష్టమైనదని మాక్రాన్ అన్నారు.

బైట్ ... మాక్రాన్

**NSD**

## SHAH - ASSAM

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు అస్సాంలోని కాచర్ జిల్లాలో 'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్-II' ను ప్రారంభి స్తారు. 'వికసిత్ భారత్ 2047' దార్శనికతకు అనుగుణంగా సరిహద్దు గ్రామాలను మెరుగుపరచడం , స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడం, సురక్షితమైన సరిహద్దు కమ్యూనిటీలను పెంపొందించడంపై ఈ కార్యక్రమం దృష్టి సారిస్తుంది. 2028-29 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకం కోసం 6 వేల 800 కోట్ల రూపాయలకు పైగా కేటాయించారు. దేశ వ్యాప్తంగా 15 రాష్ట్రాలు , 2 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ కార్యక్రమం

అమలు చే  స్తారు.   భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులోని బిఎస్ఎఫ్ నతున్‌పూర్ సరిహద్దు అవుట్‌పోస్ట్‌ను అమిత్ షా సందర్శిం    చి భద్రతా ఏర్పాట్లు   , సరిహద్దు ఫెన్సింగ్ పనుల పురోగతిని సమీక్షిస్తారు.   బరాక్ వ్యాలీలో బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం త్రిపురలోని అగర్తలాను సందర్శించి సాయంత్రానికి తిరిగి అస్సాం చేరుకుంటారు.   రేపు గౌహతిలో జరిగే   CRPF  వార్షిక పరేడ్‌లో పాల్గొంటారు. అలాగే సోనాపూర్‌లోని కసుటోలిలో    10వ అస్సాం పోలీస్ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేస్తారు.

**NSD**

**EC-SIR**

రాబోయే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి సన్నాహక పనులను పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధాన అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని, ప్రాథమిక పనులను సిద్ధం చేసుకోవాలని ఈసీ పేర్కొంది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలీ - డామన్ డయ్యూ , హర్యానా, హిమాచల్ ప్రదేశ్ , జమ్మూ కాశ్మీర్ , జార్ఖండ్, కర్ణాటక, లడఖ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, ఢిల్లీ, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్ ఉన్నాయి. ప్రస్తుతం దేశంలోని ఇతర 12 రాష్ట్రాలు - కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని కమిషన్ తెలిపింది.

**NSD**

**TRIPTI MP-I 20.02.2026**

**MORN. PM-CEO ROUNDTABLE**

Prime Minister Narendra Modi chaired the roundtable discussion with business leaders at the India AI Impact Summit in New Delhi last evening. In a social media post, Mr Modi said that the CEO Roundtable brought together various stakeholders from the world of AI, technology and innovation. He called the discussions insightful and forward-looking, focused on scaling AI responsibly, strengthening global collaboration and

unlocking opportunities for growth. The Prime Minister said, it was heartening to see a shared commitment to harnessing AI for human progress and sustainable development.

**<<>> CB/ PALLAVI/0540**

**TRIPTI MP-I 20.02.2026**

**MORN VP - OPEN AI**

Vice-President C. P. Radhakrishnan met Head of Open AI for Countries, George Osborne, Chief Global Affairs Officer of Open AI, Chris Lehane and India Head of Strategy and Global Affairs of Open AI, Pragya Misra in New Delhi yesterday. In a social media post, the Vice-President said, the meeting involved discussions around emerging developments in Artificial Intelligence, its applications, and the rapid expansion of India's AI landscape.

**CB/PALLAVI/RISHU/0445**

**TRIPTI MP-I 20.02.2026**

**MACRON-RAFALE**

French President Emmanuel Macron has said that both France and India want to expand cooperation on Rafale aircraft. Speaking on the sidelines of the India AI Impact Summit in New Delhi yesterday, he revealed that India has expressed interest in ordering 114 more Rafale jets and co-producing them. He added that Make in India will be core in this new command. He said that India and France share a special global strategic partnership that is unique for both countries.

**(BYTE-MACRON)**

In a social media post, President Macron has shared a video of his India visit and said, thank you India. Earlier, the External Affairs Ministry had said, his trip marks a defining moment, elevating India-France relations to a Special Global Strategic Partnership. The visit also gave a significant boost to multifaceted ties, advancing the Horizon 2047 goals, with over 20 outcomes in areas like AI, inclusive growth, and sustainability.

**<><><>CB/ 0604**

**TRIPTI MP-I 20.02.2026**

**SHAH - ASSAM**

Union Home Minister Amit Shah will launch the Vibrant Villages Programme-II in Cachar district of Assam today. The programme focuses on improving border villages and creating sustainable livelihood opportunities, fostering secure border communities in alignment with the vision of Viksit Bharat 2047. The scheme is worth more than six thousand eight hundred crore rupees for financial year up to 2028-29. The programme is to be implemented across 15 States and 2 Union Territories across the country through saturation-based and convergence-driven approach. By strengthening these villages, the programme also aims to enable residents to act as the eyes and ears of the nation, thereby contributing significantly to border security, preventing cross-border crimes and strengthening internal security.

The Union Home Minister will also visit the BSF's Natunpur border outpost along the India-Bangladesh border and will review the security arrangements and the progress of border fencing. He will also address a BJP rally, launching the party's election campaign in the Barak Valley. Mr. Shah will then visit Agartala in Tripura and return to Assam in the evening.

Tomorrow, Mr Shah will attend the CRPF's annual day parade in Guwahati. He will also lay the foundation stone for the new campus of the 10th Assam Police Battalion at Kasutoli in Sonapur.

**CB/AMAN/DRISHTI/SASWATI - SILCHAR/AMINUL - GUWAHATI/0504**

**TRIPTI MP-I 20.02.2026**

**AI IMPACT SUMMIT - DAY 5**

The India AI Impact Summit 2026 is underway at Bharat Mandapam in New Delhi. On the 5th day of the summit today, the Leaders' Declaration will be adopted, affirming collective commitments and outlining a shared road map for global AI governance and collaboration. High-level GPAI Council Meetings will take place. Member countries will review progress, aligned with priorities to strengthen multilateral cooperation on responsible and inclusive AI.

Prime Minister Narendra Modi formally inaugurated the summit yesterday and welcomed world leaders. The summit is witnessing participation from over 5 hundred AI leaders, with more than hundred

founders and Chief Executive Officers, 150 academicians and researchers, and nearly 400 Chief Technical Officers joining the event.

Following the overwhelming response from exhibitors, innovators, and visitors, the India AI Impact Expo will remain open till tomorrow.

**PRIYA/0507**

**TRIPTI MP-I 20.02.2026**

**PM-BILATERAL MEETINGS**

Prime Minister Narendra Modi held series of bilateral meetings with the world leaders yesterday on the sidelines of ongoing India AI Impact Summit in New Delhi. The Prime Minister met French President Emmanuel Macron, Crown Prince of Abu Dhabi Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan, Netharlands Prime Minister Dick Schoof, President of Switzerland Guy Parmelin and his counterpart from the Hellenic Republic, Kyriakos Mitsotakis.

Crown Prince of Abu Dhabi and Prime Minister Modi expressed satisfaction at the progress achieved in various fields. Recalling the historical ties that underpin India-UAE ties, they also discussed ways to enhance cooperation in Artficial Intelligence. Both sides welcomed some initiatives, which set the stage for enhancing bilateral cooperation in traditional as well as new areas of cooperation.

With his Dutch counterpart, Prime Minister Modi exchanged views for harnessing AI as an enabler for economic and social transformation. Noting the conclusion of India-EU FTA negotiations, they reiterated their commitment to work for its early implementation. They also committed to strengthen global fight against terrorism.

Prime Minister Modi and President of Switzerland Guy Parmelin discussed strengthening collaboration in the economic sphere, including trade, investment and technology and future-ready partnerships in AI innovation.

Prime Minister Modi and his Greek counterpart Kyriakos Mitsotakis reviewed various aspects of India-Greece strategic partnership, especially

in the field of trade and commerce, defence and security and collaboration in AI and other emerging technologies. Mr Modi also thanked Mr Mitsotakis for his strong support to India in its fight against terrorism.

<><><>**CB/0538**

**EC-SIR**

The Election Commission has directed Chief Electoral Officers of 22 States and Union Territories to complete preparatory work related to the upcoming Special Intensive Revision (SIR) of electoral rolls. The Election Commission has asked the CEOs of these states and UTs to complete the initial work saying that the SIR is expected to begin from April this year. These States are Andhra Pradesh, Arunachal Pradesh, Chandigarh, Dadra and Nagar Haveli and Daman and Diu, Haryana, Himachal Pradesh, Jammu and Kashmir, Jharkhand, Karnataka, Ladakh, Maharashtra, Manipur, Meghalaya, Mizoram, Nagaland, Delhi, Odisha, Punjab, Sikkim, Tripura, Telangana and Uttarakhand. The commisssion said that currently SIR is underway in 12 States and Union Territories.